COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 30 మే, 2021.**

ఆనందయ్య నాటుమందు వివాదాస్పదమైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను పోలీసు కస్టడిలోకి తీసుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఏకారణం చేతనైనా ఇలా నిర్బంధించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది.

అశాస్త్రీయమైన నాటు మందు ఉనికిలోనికి వచ్చిన ప్రారంభంలో అది విస్తరించకుండా చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఆ తరువాత అధికార పార్టీ నేతలే దానిని ప్రోత్సహించారు. ఇప్పుడు ఏకంగా ఆనందయ్యను నిర్బంధించడం ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపుతుంది. తక్షణం ఆయనను విడుదల చేసి నాటు మందు శాస్త్రబద్ధతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఇలాంటి వాటివెంట ప్రజలు పడకుండా ఉండాలంటే ఆధునిక వైద్యాన్ని అందరికీ అందుబాటులోకి తేవాల్సి ఉందని సిపిఐ(యం) అభిప్రాయపడుతున్నది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను జతపరుస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి

**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది: 30 మే, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**

గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : నాటు మందు అనధికార పంపిణీ, బ్లాక్ మార్కెట్‌ను నిరోధించాలని కోరుతూ...**

**ఆర్యా!**

నెల్లూరు కృష్ణపట్నం ఆనందయ్య ఆయుర్వేద కషాయం కరోనాను సత్వరం తగ్గిస్తుందన్న వార్త సంచలనం సృష్టిస్తోంది. మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా వేలమంది రోగపీడితులు నాటు మందుకోసం గుంపులు, గుంపులుగా గుమికూడారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా మందు పంపిణీని నిలుపుదల చేసింది. అయితే కొంతమంది రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో స్వార్థపరులు దీన్ని అనధికారికంగా బ్లాక్‌లో పంపిణీ చేస్తున్నారు. వెంటనే దీనిని అరికట్టాలి. లేకపోతే ప్రజలకు హాని జరుగుతుంది.

ఒక కషాయాన్ని వ్యాధికి గురైన వ్యక్తులపై ప్రయోగించడం అశాస్త్రీయమేగాదు, చాలా ప్రమాదకరం కూడా. ఈ వైద్యంతో నెల్లూరు కోవిడ్ ఆసుపత్రిలో 6గురు మరణించారని, ఇప్పుడు 100 మంది ఆక్సిజన్ స్థాయి తగ్గి వైద్యసేవలు పొందుతున్నారని వార్తలు వచ్చాయి. నూతన ఔషద పనితనాన్ని ఒక పద్ధతి ప్రకారం పరీక్షించిన అనంతరమే వినియోగానికి అనుమతిస్తారు. క్లినికల్ ట్రయల్స్‌కు అంతర్జాతీయ స్థాయిలో మార్గదర్శకాలు రూపొందించబడి ఉన్నాయి. ప్రముఖ అంతర్జాతీయ సైన్సు పత్రికల్లో ప్రచురించి శాస్త్రవేత్తల ఆమోదం పొంది అమలులోకి వస్తాయి. ఈ ప్రక్రియలను అనుసరించే వివిధ, ఔషదాలు, వ్యాక్సిన్లు ప్రస్తుతం అమలులోకి వచ్చాయి.

కానీ కృష్ణాపట్నం నాటు మందు శాస్త్రీయ ప్రమాణాలకు లోబడి రూపొందించలేదు. రామ్‌దేవ్‌బాబా రూపొందించిన "కరోనిల్" ఔషదం క్లినికల్ పరీక్షల్లో విఫలమైంది. ఈ కారణంగానే ఈ ఔషదాన్ని కోవిడ్ నివారణకు "ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వ శాఖ" నిరాకరించింది. నెల్లూరు ఆనందయ్య నాటుమందు ఎటువంటి శాస్త్రీయ పరీక్షలకు నెగ్గుతేలకుండానే కోవిడ్ నివారణకు ఔషదంలో వినయోగించడం అశాస్త్రీయమేగాదు ప్రమాదకరమని వేరే చెప్పనక్కరలేదు. స్థానిక ప్రజా ప్రతినిధులు కొందరు, రాజకీయ నాయకులు ఆనందయ్య మందును ప్రోత్సహించడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడంగానే భావించాలి.

ప్రస్తుతం వైద్య సదుపాయాలు, బెడ్స్, ఆక్సిజన్, మందుల కొరతతో పాటు కార్పొరేట్ వైద్యం భరించలేని ప్రజలు ఇటువంటి నాటువైద్యం వైపు మళ్ళారని గమనించాలి. ఇప్పటికయినా రాష్ట్ర ప్రభుత్వం ఈ నాటుమందు సందర్భంగా మందులను శాస్త్రీయ పద్ధతిలో వాడాల్సిన ఆవశ్యకత గురించి విస్తృతంగా ప్రచారం చేపట్టాలి. ఆనందయ్య మందు తీసుకొని నెల్లూరు ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న రోగుల పరిస్థితిపై వైద్యుల నివేదిక ఆధారంగా ప్రభుత్వం వాస్తవ విషయాలు వెంటనే ప్రకటించాలి. స్వార్ధ ప్రయోజనాల్ని ఆశించి నాటు మందు వినియోగాన్ని బ్లాక్ మార్కెట్టును ప్రోత్సహిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, కోవిడ్ బాధితులకు ప్రభుత్వమే విస్తృతంగా ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని కోరుతున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి